తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
మంగళవారం
2 డిసెంబర్ 2025
Follow :





# లక్ష కొట్టు.. ఫ్లోర్ పట్టు

## అక్రమ నిర్మాణాలకు అడ్డా చర్లపల్లి డివిజన్ గడ్డ



- విచ్చలవిడిగా అక్రమ నిర్మాణాలు
- చైన్ మెన్, న్యక్ ఇంజనీర్ ఆదాయం ఫుల్
- పట్టించుకోని అధికారులు.. సర్కిల్ ఆదాయానికి గండి

**కాప్రా, డిసెంబర్ 04 (జనంసాక్షి)**
అక్రమ నిర్మాణాలకు ఆడ్డాగా చర్లపల్లి డివిజన్ మారింది. డివిజన్ లోని విచ్చలవిడిగా అక్రమ నిర్మాణాలు జరుగుతున్నా కాప్రా టౌన్ ప్లానింగ్ అధికారులకు కనిపించకపోవడం విడ్డూరం. పేదవాడు చిన్నపాటి నిర్మాణం చేపడితేనే కాప్రా టౌన్ ప్లానింగ్ అధికారులు నిర్మాణాన్ని కూల్చివేస్తారు. కానీ చర్లపల్లి డివిజన్లోని చిన్న చర్లపల్లి ప్రధాన రహదారిపై పాత ఇంటిపై మూడు ఫ్లోర్లు, వితౌట్ సెట్ బాక్స్, బిఎన్ రెడ్డినగర్ లో పాత ఇంటిపై రెండు ఫ్లోర్లు, విచ్చలవిడిగా షెడ్డు నిర్మాణాలు, ద్వారకాపురి కాలనీలో అదనంగా రెండు ఫ్లోర్లు నిర్మాణంతో పాటు డివిజన్లో పదుల సంఖ్యలో అక్రమ నిర్మాణాలు యథేచ్ఛగా కొనసాగుతున్నాయి. టౌన్ ప్లానింగ్ అధికారులకు ఎందుకు కనబడలేకపోతుందో.. దీని వెనకాల మతులబు ఏమిటనేది స్థానికులు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు.

### చైన్ మెన్, న్యక్ ఇంజనీర్ దే హవా

చర్లపల్లి డివిజన్లో విచ్చలవిడిగా అక్రమ నిర్మాణానికి నోటీసిస్తున్నామని, సామాను సీజ్ చేస్తున్నామని చైన్ మెన్, న్యక్ ఇంజనీర్లు చెప్తున్నారు. కానీ నిర్మాణం పనులు ఎక్కడా ఆగడం లేదు. నిర్మాణం ఆగకపోవడానికి చైన్ మెన్, న్యక్ ఇంజనీర్ అండదండలు పుష్కలంగా ఉండడంతోనే ఈ అక్రమాలు వెలుస్తున్నట్టు సమాచారం. నిర్మాణదారుల నుంచి లక్షల రూపాయలు దండుకుంటున్నారని పలువురు నుంచి తెలిసింది. ఇప్పటికైనా సంబంధిత ఉన్నత అధికారులు అక్రమ నిర్మాణాలపై, వారికి సహకరిస్తున్న వారిపై చర్యలు తీసుకొని పలువురు కోరుతున్నారు.

### విద్యార్థులు చదువుతోపాటు
# దేశభక్తిని అలవర్చుకోవాలి

- ఘనంగా కృష్ణవేణి కాన్సెప్ట్ స్కూల్లో ఇండియన్ నేవీ డే వేడుకలు.
- పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మేనేజింగ్ డైరెక్టర్ ప్రశాంత్ కుమార్




**తాండూరు డిసెంబర్ 4(జనంసాక్షి)** విద్యార్థిని విద్యార్థులు చదువుతోపాటు దేశభక్తిని అలవర్చుకోవాలని కృష్ణ వేణీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు మేనేజింగ్ డైరెక్టర్ ప్రశాంత్ కుమార్ పేర్కొన్నారు. గురువారం తాండూరు పట్టణంలోని కృష్ణవేణి కాన్సెప్ట్ స్కూల్ లో ఇండియన్ నేవీ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు భారత నౌకాదళ దినోత్సవాన్ని అపారమైన గర్వం మరియు దేశభక్తితో కోనసాగించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు మేనేజింగ్ డైరెక్టర్ ప్రశాంత్ కుమార్ గౌరవనీయమైన ఉనికి మరియు ప్రేరణాత్మక మార్గదర్శకత్వంలో ఈ కార్యక్రమం నిర్వహించారు.వీరి నాయకత్వం వేడుకకు దయ మరియు ఉద్దేశ్యాన్ని జోడించారు. ప్రశాంతమైన సరస్వతీ పూజతో కార్యక్రమం ప్రారంభించారు.ఈ సందర్భంగాపాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు మేనేజింగ్ డైరెక్టర్ ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ వివేకం మరియు సానుకూలతను ప్రేరేపిస్తుందన్నారు. ఆత్మను కదిలించే వందేమాతరం ఆవిర్భావంతో క్యాంపస్‌ను జాతీయ స్ఫూర్తితో నింపారు. విధిగా దేశభక్తి క్రమశిక్షణ పునాదిగా పాత్రగా ధైర్యం భారత నౌకాదళానికి సేవ చేయడం ద్వారా దేశానికి సేవ చేయడం అనే గొప్ప ఆలోచన ఇండియన్ నేవీకి అంకితం చేసిన 8వ తరగతి విద్యార్థి అందించిన దేశభక్తి గీతం సమావేశానికి లోతును మరియు భావోద్వేగాన్ని జోడించింది.

9వ తరగతి విద్యార్థి చేసిన ప్రసంగం యువ మనసులను కలలు కనడానికి, సేవ చేయడానికి మరియు చిత్తశుద్ధితో నడిపించడానికి ప్రేరేపించే శక్తివంతమైన పదాలతో వాతావరణాన్ని ఎలివేట్ చేసింది.నేవీ విద్యార్థులు చేసిన శక్తివంతమైన నృత్య ప్రదర్శన వీరోచిత వ్యక్తీకరణలు మరియు మనోహరమైన కదలికల ద్వారా దేశభక్తిని ప్రదర్శించడం సంతోషం అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాద్యాయులు, టీచర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

### బొల్లారం మున్సిపాలిటీ రికార్డులను
## స్వాధీనం చేసుకున్న చందానగర్ డిసి



**శేరిలింగంపల్లి, డిసెంబర్ 04 (జనంసాక్షి) :** గ్రేటర్ కమిషనర్ కర్ణన్ ఆదేశాల మేరకు గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అన్ని మున్సిపాలిటీల సమాచారం, అధికారిక రికార్డులను ఆయా మున్సిపల్ సర్కిల్ ఉప కమిషనర్లు స్వాధీనం చేసుకుంటున్నారు. ఈనెల 5వ తేదీ వరకు మాత్రమే మున్సిపాలిటీలకు గడువు ఉండడంతో ఆయా మున్సిపాలిటీల అధికారులంతా రేయింబవళ్లు పనిచేసి రికార్డులను పూర్తిగా సిద్ధం చేసి వాటిని సంబంధిత మున్సిపల్ సర్కిల్ లకు అందజేస్తున్నారు. ఇందులో భాగంగానే చందానగర్ సర్కిల్ కు సమీపంలో ఉన్న ఈ మధ్యనే ఏర్పడిన బొల్లారం మున్సిపాలిటీ అధికారులు సైతం తమ పూర్తి సమాచారాన్ని రికార్డులతో సహా గురువారం చందానగర్ సర్కిల్ ఉప కమిషనర్ డి. శశిరేఖకు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అనుకున్న విధంగానే బొల్లారం మున్సిపాలిటీకి సంబంధించిన సమగ్ర సమాచారం, రికార్డులు తనకు అందజేయడం జరిగిందని, వాటిని యధావిధిగా బల్దియా ప్రధాన కార్యాలయానికి అందజేసి తదుపరి చర్యల నిమిత్తం ఉన్నతాధికారులు అందజేసే ఆదేశాల కోసం ఎదురుచూడడం జరుగుతుందన్నారు.

### అయ్యప్ప స్వామి నామస్మరణతో
# మార్మోగిన తాండూరు

- భక్తిశ్రద్ధలతో 18 మెట్లకులు ప్రత్యేక పూజలు.
- భక్తిశ్రద్ధలతో భగవంతుని కొలవాలి.
- ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత.
- తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి.



# కుత్బుల్లాపూర్‌లో కేటీఆర్ పర్యటనలో అపశృతి

- సీనియర్ పాత్రికేయుడు, కెమెరామెన్ దామోదర్ మృతి

**కుత్బుల్లాపూర్ డిసెంబర్ 4 (జనం సాక్షి) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జీడిమెట్ల పారిశ్రామిక వాడలో గురువారం కేటీఆర్ పర్యటన సందర్భంగా అపస్మృతి చోటుచేసుకుంది. సీనియర్ పాత్రికేయుడు , ఆజ్ తక్ ఛానల్ కెమెరామెన్ దామోదర్ గుండెపోటుతో మరణించాడు.కెమెరామెన్ దామోదర్ మృతి పలువురిని కంటతడి పెట్టించింది. దామోదర్ మృతికి సంతాపం తెలిపిన కేసీఆర్, గాంధీ ఆస్పత్రిలో



మృతదేహానికి నివాళులర్పించిన కేటీఆర్ సీనియర్ పాత్రికేయుడు, కెమెరామెన్ దామోదరం మృతి విషయాన్ని తెలుసుకున్న బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు కేసిఆర్ ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ ప్రకటన విడుదల చేశారు.

తెలంగాణ ఉద్యమం తొలి దినాల నుండి తనకు దామోదర్ సుపరిచితుడని ఎంతో చురుకుగా వార్త కవరేజీలలో పాల్గొనే వాడని గుర్తు చేసుకున్నట్లు తెలిపారు. టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గాంధీ ఆసుపత్రిలోని దామోదర్ మృతదేహానికి నివాళు లర్పించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులతో మాట్లాడి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# అయ్యప్ప స్వామి నామస్మరణతో మార్మోగిన తాండూరు





- భక్తిశ్రద్ధలతో 18 మెట్లకులు ప్రత్యేక పూజలు
- భక్తిశ్రద్ధలతో భగవంతుని కొలవాలి
- ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత
- తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి

**తాండూరు డిసెంబర్ 4(జనంసాక్షి) :** భక్తిశ్రద్ధలతో భగవంతుని కొలవాలని తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి పేర్కొన్నారు.గురువారం తాండూరు పట్టణంలో ని శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో శాసనమండలి తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి, మాజీ జిల్లా పరిషత్ చైర్పర్సన్ పట్నం సునీత రెడ్డి ల కుమారుడు పట్నం రినీష్ రెడ్డి నిర్వహించిన అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమం అత్యంత భక్తిశ్రద్ధలతో సాగింది.తాండూర్ లోని శ్రీశ్రీశ్రీ ధర్మ శాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో సాగిన మహా పడిపూజ లో నియోజకవర్గంలోని తాండూర్, పెద్దేముల్, యాలాల్, బషీరాబాద్ తో పాటు పక్కనే ఉన్న కొడంగల్, వికారాబాద్ నియోజకవర్గాలకు చెందిన అయ్యప్ప భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహేందర్ రెడ్డి, సునీతమ్మ దంపతులతో పాటు అన్నదాత రినీష్ రెడ్డి అయ్యప్ప స్వామికి అభిషేకాలు నిర్వహించి హారతులు ఇచ్చారు. అయ్యప్ప స్వామి మాల లో ఉన్న స్వాములు, భజన మండలి భక్తులు పాటలు, భజనలతో అయ్యప్పను కీర్తించారు. పల్లకి సేవ నిర్వహించారు. అయ్యప్ప భక్తులకు తాంబూలాలు అందించారు. మహేందర్ రెడ్డి, సునీతమ్మ దంపతులకు లతోపాటు పటం రినీస్ రెడ్డి లు అయ్యప్ప భక్తులకు స్వయంగా భిక్షను వడ్డించారు.ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి మాట్లాడుతూ ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతంగా లభిస్తుందని వెల్లడించారు. భక్తిశ్రద్ధలతో అయ్యప్ప నామాన్ని పలకాలన్నారు.అనంతరం అయ్యప్ప స్వాములు మనసారా ఆశీర్వదించారు. అదేవిధంగా వేదమంత్రాలతో దీవించారు.ఈ ఆద్యాత్మిక కార్యక్రమంలో పిసిసి ప్రచార కమిటీ సమన్వయకర్త కరణం పురుషోత్తం రావు, వికారాబాద్ డిసిసి అధ్యక్షుడు ధారాసింగ్, మాజీ గ్రంథాలయ పరిషత్ చైర్మన్ రాజు గౌడ్, మాజీ జడ్పిటిసిలు మల్కూడ్ రాకేష్ ముదిరాజ్ , రవి గౌడ్ , సిద్రాల శ్రీనివాస్,మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్లు వడ్డే శీను, శ్రీనివాస్ రెడ్డి, కోయిర్ శ్రీనివాస్ యాదవ్, జీవన్గి మాణిక్ రెడ్డి, డిసిసి బి మాజీ అధ్యక్షుడు లక్ష్మారెడ్డి, చేవెళ్ల సీనియర్ నేత పల్గుట్ట జనార్ధన్ రెడ్డి,మాజీ మున్సిపల్ చైర్మన్లు విశ్వనాథ్ గౌడ్, స్వప్న పరిమళ్, కౌన్సిలర్లు శోభారాణి, పరిమళ, అనురాధ, పుల్ల నర్మదా దేవి, సీనియర్ నాయకులు డాక్టర్ సంపత్ కుమార్, శ్రీనివాసచారి, బసిరెడ్డి, పగిడాల మల్లారెడ్డి, శివకుమార్,బషీరాబాద్ సహకార సంఘం చైర్మన్ వెంకటరామిరెడ్డి, గడ్డిల రవీందర్, భగవాన్, బిర్కిట్ రఘు, సిద్దు, రహిల్ మిర్జా, పొన్నాల సాయిరెడ్డి, అశోక్ ముదిరాజ్ పాల్గొన్నారు.

## శామీర్ పేట్ సీఐ శ్రీనాథ్‌కు శుభాకాంక్షలు తెలిపిన నాయకులు

**శామీర్ పేట్ (జనంసాక్షి) :** మినిస్ట్రీ ఆఫ్ హోమ్ అఫైర్స్ దేశ వ్యాప్తంగా నిర్వహించిన సర్వేలో శామీర్ పేట్ పిఎస్ కు తెలంగాణ లో మోదటి స్థానం, ఇండియాలోనే 7వ స్థానం దక్కటం సంతోషంగా ఉందని సీనియర్ ఉద్యమ కారులు, కాంగ్రెస్ నాయకులు మహ్మద్ అప్జల్ ఖాన్ తెలిపారు. ఈ సందర్భంగా అప్జల్ ఖాన్ గురువారం శామీర్ పేట్ పిఎస్ లో సిఐ శ్రీనాథ్ ను శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా సిఐ శ్రీనాథ్ అప్జల్ ఖాన్ కు కృతజ్ఞతలు తెలిపారు. అప్జల్ ఖాన్ సిఐ శ్రీనాథ్ తో పాటు పోలీసు సిబ్బందికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐ శ్రీనాథ్, అప్జల్ ఖాన్ లతో పాటు ఉపాధ్యాయులు నాయకులు పి నర్సింహా రెడ్డి, మహ్మద్ నిసార్ అహ్మద్ ఖాన్, విష్ణు వర్ధన్, బంటి మరియు పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా మద్యం తరలిస్తున్న వ్యక్తిపై కేసు నమోదు

**శంకర్ పల్లి,డిసెంబర్ 04(జనంసాక్షి ) :** మండల పరిధిలోని ఆలంఖాన్ గూడ గ్రామానికి చెందిన జైపాల్ (39) గురువారం శంకర్పల్లి నుండి ఆలంఖాన్ గూడ గ్రామానికి అక్రమంగా మద్యం తరలిస్తుండగా రావులపల్లి కాలాన్ గేటు వద్ద కారుతో సహా 16 లీటర్లు(60 బాటిల్లు) మద్యాన్ని స్వాధీనం చేసుకున్నా రు. కారును సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు సీఐ శ్రీనివాస్ గౌడ్ తెలిపారు.

## ఆదరించండి అభివృద్ధి చేస్తా...



**దోమ డిసెంబర్ 04 జనం సాక్షి :** వికారాబాద్ జిల్లా దోమ మండల పరిధిలోని ఖమ్మం నాచారం గ్రామ సర్పంచ్‌గా ఆశీర్వదించి గెలిపించండి. గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని ఆ గ్రామ సర్పంచ్ అభ్యర్థి బోయిని శ్రీశైలం తెలిపారు. ఖమ్మం నాచారం గ్రామ సర్పంచ్ గా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనను గ్రామ ప్రజలు ఆశీర్వదించి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నందున ప్రతి ఒక్కరికి గడపగడపకు సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తానని ఆయన తెలియజేశారు.

## నూతన వాటర్ బోర్ పనులు ప్రారంభం



ఉప్పల్ డిసెంబర్ 04 ( జనం సాక్షి ): చిల్కానగర్ డివిజన్ పరిధి బాలాజీ ఎంక్లేవ్ ఉద్యానవనం, రాఘవేంద్ర కాలనీసభ్యుల సమక్షంలో స్థానిక డివిజన్ కార్పొరేటర్ గీత ప్రవీణ్ ముదిరాజ్ నూతన వాటర్ బోరు పనులను ప్రారంభించారు. డివిజన్ వ్యాప్తంగా ప్రతి గల్లీలో అభివృద్ధి కోసం కృషి చేస్తామని కార్పొరేటర్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వి రాష్ట్ర కార్యదర్శి ప్రశాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్‌గా గెలిపిస్తే ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా...



**శంకర్ పల్లి,డిసెంబర్ 04(జనం సాక్షి) :** గ్రామ సర్పంచ్ గా గెలిపిస్తే గ్రామాన్ని జిల్లాలోని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని మాసానిగూడ మాజీ సర్పంచ్ ప్రస్తుత సర్పంచ్ అభ్యర్థి సంజి మనీలాసత్తయ్య తెలిపారు.సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ వేసి ఇంటింటికి వెళ్లి సర్పంచ్ అభ్యర్థిగా తనను బలపరచాలని ఆమె విజ్ఞప్తి చేశారు.గతంలో సర్పంచ్ గా పనిచేసిన అనుభవం ఉందని ఆ అనుభవం ద్వారా ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ వారికి పూర్తిగా అండగా ఉంటూ గ్రామాభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. గ్రామంలో ప్రస్తుతం ప్రజలకు అవసరమైన సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తానని తెలిపారు. రామంతపూర్ దేవరం పల్లి ఆర్ అండ్ బి రోడ్డు నుంచి గ్రామం వరకు తార్ రోడ్డు నిర్మాణానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. గ్రామంలోని ప్రజలు వృద్ధులు మహిళలు తనకు పూర్తి సహాయ సహకారాలు అందించడానికి ముందుకు వస్తున్నారని తెలిపారు.మాసాని గూడా తో పాటు దానికి అనుబంధ గ్రామాలైన మంచర్ల గూడ, కచ్చిరెడ్డి గూడ గ్రామాలలో ప్రజలకు కావలసిన మౌలిక సదుపాయాలు కల్పించడానికి కృషి చేస్తానని తెలిపారు.

## ఆదరించండి గ్రామ అభివృద్ధికి తోడ్పాటు

### దేవనూరు గ్రామ సర్పంచ్ అభ్యర్థి రేణుఖాదేవి కిషన్ రావు



**తాండూరు డిసెంబర్ 4(జనంసాక్షి) :** ఆదరించండి గ్రామ అభివృద్ధికి తోడ్పాటు అందిస్తానని దేవనూరు గ్రామ సర్పంచ్ అభ్యర్థి రేణుఖాదేవి కిషన్ రావు పేర్కొన్నారు. గురువారం యాలాల మంలం దేవనూర్ గ్రామంలో సర్పంచ్ ఎన్నికల సందర్భంగా సర్పంచ్ అభ్యర్థి రేణుఖాదేవి కిషన్ రావు (బ్యాట్ గుర్తుకు) తమ అమూల్యమైన ఓటును వేసి గెలిపించాలని దేవనూర్ గ్రామంలోని 1వ వార్డు 2వ వార్డులో విస్తృతంగా ప్రచారం చేశారు.ఈ సందర్భంగా ఒక్క అవకాశం ఇస్తే గ్రామాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దామని తెలిపారు. యాలాల మండలంలోనే దేవనూర్ గ్రామ పంచాయతీని మునుపెన్నడూ లేని విధంగా అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## ఒక్కసారి అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేస్తాను

### మొహబ్బత్ నగర్ సర్పంచ్ అభ్యర్థి కేతావత్ రవి నాయక్



**మహేశ్వరం,డిసెంబర్4(జనంసాక్షి):** మొహబ్బత్ నగర్ గ్రామ ఓటర్లందరూ ఒక్కసారి ఆశీర్వదించాలని బీజేపీ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి కేతావత్ రవి నాయక్ అన్నారు.ఈ సందర్బంగా రవి నాయక్ మాట్లాడుతూ...మొహబ్బత్ నగర్ గ్రామ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానన్నారు. గ్రామస్తు లందరూ ఆదరిస్తే మొహబ్బత్ నగర్ గ్రామాన్ని అభివృద్ధి చేసి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దితానన్నారు.కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇస్తానన్న హామీలను ఒక్కటి కూడా సక్రమంగా అమలు చేయలేదన్నారు.అధికార కాంగ్రెస్ పార్టీని ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు.మొహబ్బత్ నగర్ గ్రామంలో బీజేపీ బలపరిచిన సర్పంచ్ ,వార్డు అభ్యర్థులు భారీ మోజార్టీతో విజయం సాధిస్తారన్నారు.

## బొంరాస్ పేట మండలం 7,దుద్యాల 2 గ్రామ పంచాయితీలు ఏకగ్రీవం

- మిగిలిన గ్రామపంచాయతీలకు డిసెంబర్ 11న పోలింగ్
- ప్రచారం ప్రారంభించిన అభ్యర్థులు

**బొంరాస్ పేట,డిసెంబర్ 4 (జనం సాక్షి):** బొంరాస్ పేట,దుద్యాల మండలాల పరిధిలో గ్రామపంచాయతీ ఎన్నికలకు సంబంధించి డిసెంబర్ 11న పోలింగ్ జరగనుంది. బొంరాస్‌పేట మండలంలో ఏకగ్రీవమైన గ్రామ పంచాయతీలు, సర్పంచులు వెళ్లే నాగిరెడ్డిపల్లి (నందిగామ అనిత), జానకంపల్లి (సానేవాని వెంకటయ్య), మదనపల్లితండ (శంకర్), టేకులగడ్డతండ (లక్ష్మీబాయి), పాలబాయితండ(సరోజినీ బాయి), కట్టుకాల్వతాండ (కిషన్‌నాయక్), సాలిండాపూర్ (రుక్మిబాయి) ఉన్నాయి. దుద్యాల మండలంలో సంగాయిపల్లి (వెంకట్ రెడ్డి), సాగారం తండ (నరేష్ రాథోడ్) ఉంది.

**ప్రచారం ముమ్మరం చేసిన అభ్యర్థులు**

బొంరాస్ పేట మండలంలో 28 గ్రామపంచాయతీలు దుద్యాల మండలంలో 18 గ్రామ పంచాయతీలకు సంబంధించి ఆయా పార్టీల అభ్యర్థులకు గుర్తులు కేటాయించడంతో ప్రచార కార్యక్రమాన్ని గురువారం నుంచి ముమ్మరం చేశారు.ఆయా గ్రామాల్లో అధికార పార్టీలో ద్విముఖ పోటీ ఉండగా,మరికొన్ని గ్రామాల్లో అధికార పార్టీ ,ప్రతిపక్ష పార్టీల నుండి అభ్యర్థులు పోటీలో నిలబడ్డారు.ఎత్తులు పై ఎత్తులు వేసి ఎలాగైనా సర్పంచ్ స్థానాన్ని కైవసం చేసుకునేలా ప్రణాళికలు సిద్ధం చేసుకున్నారు.

## యూటిఎఫ్ ఫరూఖ్ నగర్ మండల కమిటీ ఎన్నిక

### అధ్యక్షులుగా,జెట్టి లక్ష్మీదేవమ్మ...ప్రధాన కార్యదర్శిగా బిజిలి సత్యం..

### టెట్ నుండి మినహాయింపు ఇవ్వాలి జిల్లా అధ్యక్షులు గోపాల్ నాయక్..

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి:(జనంసాక్షి)** రంగారెడ్డి జిల్లా ఫరూఖ్ నగర్ మండల నూతన యుటిఎఫ్ మండల కమిటీ ఎన్నిక జిల్లా అధ్యక్షులు గోపాల్ నాయక్ ఆధ్వర్యంలో ఎన్నుకోబడింది మండల అధ్యక్షులుగా జెట్టి లక్ష్మీదేవమ్మ, ప్రధాన కార్యదర్శిగా బిజిలి సత్యం, ఎన్నికయ్యారు ఉపాధ్యక్షులుగా సురేందర్, అరుణ, కోశాధికారిగా మహేష్ కార్యదర్శులుగా నర్సింలు యాదయ్య జ్యోతిర్మయి శివరాములు రాజ్ కుమార్ సమత బ్రహ్మాచారి శివలీల కవిత ఆడిట్ కమిటీ కన్వీనర్ సతీష్ కుమార్ యుటిఎఫ్ నాయకులు వెంకటేష్ కృష్ణవేణి శ్రీనివాస్ తదితరులు ఉన్నారు అయితే యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు గోపాల్ నాయక్ మాట్లాడుతూ టెట్ నుండి ఉపాధ్యాయులుకు అ మినహాయింపు ఇవ్వాలని డిఏ చెల్లించాలని పిఆర్సిలను అమలు చేయాలని రిటైర్డ్ ఉద్యోగస్తులకు రావలసిన బెనిఫిట్స్ విడుదల చేయాలని ఉద్యోగుల యొక్క ఆరోగ్య కార్డులను అమలు పరచాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలని డిమాండ్ చేశారు రాబోయే రోజుల్లో ఉపాధ్యాయులు విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నరు ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వెంకటయ్య శివారెడ్డి నర్సింలు బాలయ్య వలిగే కృష్ణ చంద్రశేఖర్ కృష్ణయ్య...

# పల్గుట్టను ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దుతా



## మున్సిపల్ అధ్యక్షులు బి.శ్రీనివాస్ గౌడ్

**చేవెళ్ల, డిసెంబరు 04 (జనంసాక్షి)** ఎమ్మెల్యే కాలే యాదయ్య సహకారంతో పల్గుట్ట వార్డును అభివృద్ధి చేస్తానని కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ అన్నారు. చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని పల్గుట్ట వార్డులో రూ.40లక్షలతో సీసీ రోడ్డు పనులు, రూ.5 లక్షలతో వీధి దీపాలను గురువారం ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ...మున్సిపల్ వార్డులో నెలకొన్న సమస్యలను ఎమ్మెల్యే కాలే యాదయ్య, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మల్గారి జనార్దన్ రెడ్డి సహకారంతో పరిష్కరించి ఆదర్శంగా తీర్చిదిద్దుతానని తెలిపారు వార్డులోని ప్రతి కాలనీలో అండర్ డ్రైనేజ్, సీసీ రోడ్లు పనులకు మరిన్ని నిధులు మంజూరు చేయించి సమస్యలను పరిష్కరిస్తామన్నారు. గ్రామంలో ఏ సమస్య ఉన్న తమ దృష్టికి తీసుకొస్తే ఎమ్మెల్యేతో నిధులు మంజూరు చేయిస్తామన్నారు. సీసీ రోడ్డుకు నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యేకు గ్రామస్తులంతా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఆర్.రామ్ రెడ్డి, వాసు దేవ్ రెడ్డి, దేవాలయ కమిటీ చైర్మన్ జి.బుచ్చిరెడ్డి, మాజీ సర్పంచ్ లు నడిపెల్లి నర్సింలు, మాజీ సర్పంచ్ జి.నారాయణ గౌడ్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మల్గారి కార్తీక్ రెడ్డి, నారాయణ గౌడ్, మాజీ ఉప సర్పంచ్ లు బుల్కాపురం నరసింహారెడ్డి, గూడెపు రంగారెడ్డి, దేవాలయ కమిటీ వైస్ చైర్మన్ కృష్ణారెడ్డి, నాయకులు పుల్లగుర్ల బుచ్చిరెడ్డి, మల్గారి రవీందర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, కేశపల్లి శేఖర్ రెడ్డి, పందిరి రాఘవేందర్, నడిపెల్లి శ్రీశైలం, వెంకట్ రెడ్డి, గంగిడి మధుసూదన్ రెడ్డి,కేశపల్లి నర్సింహా రెడ్డి, కేశపల్లి చంద్రశేఖర్ రెడ్డి, బండారు బాల్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## దేవాలయంలో మాజీ ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు



మల్కాజిగిరి డిసెంబర్ 4 (జనంసాక్షి)దత్తాత్రేయ స్వామి జయంతి సందర్భంగా గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని వాణి నగర్ విజయ వినాయక దేవస్థానంలో మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనపల్లి హనుమంతరావు ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటీ సభ్యులు, ప్రధానార్చకులు ఆయనకు శాలువాలతో సత్కరించి తీర్థ ప్రసాదాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో అభివృద్ధి కమిటీ సభ్యులు చైర్మెన్ సిరిగిరి రాజు, పివి సత్యనారాయణ,బలరాం, వీరభద్రరావు,జన్నయ్య,లక్ష్మి, ఈవో వెంకన్న,ఆలయ పండితులు వేణుగోపాల్ శర్మ,కార్పొరేటర్ ప్రేమ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంకటేష్ యాదవ్, బి కే శ్రీనివాస్, గుండా నిరంజన్, పిట్టల శ్రీనివాస్, జి ఎన్ వి సతీష్ కుమార్, వైనాల ప్రవీణ్, సంపత్ గౌడ్, వినోద్ యాదవ్, సయ్యద్ మబ్బు, సంతోష్ రాందాస్ ముదిరాజ్, బాబు, సత్యనారాయణ, ఆశా, ప్రభ, ఇందిరా ప్రియదర్శిని, బాలరాజు యాదవ్, ఆగమయ్య, చెన్నారెడ్డి ,సురేష్ సింగ్, రామచందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్మడి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి రోశయ్య 4వ వర్ధంతిని కలెక్టరేట్‌లో ఘనంగా నిర్వహణ



మేడ్చల్ జిల్లా ప్రతినిధి (జనం సాక్షి) డిసెంబర్ 04ఉమ్మడి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కొణిజెటి రోశయ్య 4వ వర్ధంతిని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో గురువారం ఘనంగా నిర్వహించారు, ఆర్థిక విషయాలలో మంచి అవగాహన, నిబద్ధత, క్రమశిక్షణ, తక్కువ మాట్లాడి ఎక్కువ పని చేసే స్వభావం వంటి విలక్షణ గుణాలు కలిగిన రోశయ్య గారి సేవలను గుర్తుచేసుకుంటూ యువజన క్రీడల శాఖ అధికారి దామోదర్ రెడ్డి, డిఆర్డిఓ సాంబశివరావు ఆయన చిత్రపటానికి పూలమాల అర్పించి నివాళులర్పించారు, ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి విజయకుమారి, డిటిఓ వెంకటేశ్వర్లు, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొని రోశయ్య గారి ప్రజాహిత పరిపాలనను స్మరించుకున్నారు.

## క్రీడల్లో రాణించాలి

### భవిష్యత్తులో మరింత ఎదగాలి

### షాద్ నగర్ ఎమ్మెల్యే శంకర్ వీర్లపల్లి శంకర్



**షాద్ నగర్: (జనంసాక్షి)** క్రీడల్లో రాణించాలి భవిష్యత్తులో మరింత ఎదగాలన్నరు షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ గురువారంనాడు షాద్ నగర్ పట్టణానికి చెందిన కోట యశ్వంత్ ను శాలువతో సన్మానించారు క్రికెట్ 14వ విభాగంలో తెలంగాణ స్టేట్ బౌలింగ్ విభాగంలో సెలెక్ట్ అయిన నేపథ్యంలో సన్మానించి క్రీడల్లో రాణించాలని భవిష్యత్తులో మరింత ఎదగాలని సూచించారు...

# ఒకే ఒక్కడు..

## టేకుల కోడ్ సర్పంచ్ ఏకగ్రీవం



కొడంగల్, డిసెంబర్ 04 (జనం సాక్షి): రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొడంగల్ మండలంలో ఒకే ఒక్కడు గ్రామ సర్పంచిగా ఏకగ్రీవమయ్యారు. కొడంగల్ మండలం టేకుల కోడ్ గ్రామ సర్పంచిగా చింతకింది రాజు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాసంలో కొడంగల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నందారం ప్రశాంత్ ఏకగ్రీవంగా ఎన్నికైన సర్పంచును, పాలకమండలి సభ్యులను శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.కార్యక్రమంలో అక్కెం పెద్ద భీంరెడ్డి అడ్వకేట్ వెంకయ్య ,ఎస్టీ సెల్ అధ్యక్షుడు తర్యా నాయక్, మాజీ సర్పంచ్ పండప్ప, వన్నె బస్వరాజు, మాజీ సర్పంచ్ లక్ష్మణ్ నాయక్ ,గ్రామ అధ్యక్షులు పాండు, గోవర్ధన్ రెడ్డి, మల్లి కర్జున్, నర్సప్ప,శ్యాములు,వెంకటయ్య,రాము,సామ్య నాయక్ సురేష్ నాయక్ , నర్సియా నాయక్ ,కురవ కిష్టప్ప, బైరాం రమేశ్ ,మొగులప్ప ,శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి కి ధన్యవాదాలు తెలియజేసిన

### సామిడి శేఖర్ రెడ్డి



**హయత్ నగర్, డిసెంబర్ 04 (జనం సాక్షి)**ఈ నెల 2వ తారీఖున ఎల్బీనగర్ నియోజకవర్గం లోని మన్సురాబాద్ డివిజన్ వీరన్న గుట్ట జంగారెడ్డి కాలనీలో నివాసం ఉంటున్న మూగబాలుడు ప్రేంచంద్ పై వీధి కుక్కల దాడికి లో తీవ్ర గా గాయాలపాలై నీలోఫర్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న సంఘటనను ఢిల్లీలో ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేపర్ లో చూసి చలించి వెంటనే ప్రభుత్వ అధికారులతో మాట్లాడి బాలుడికి మెరుగైన వైద్య చికిత్స అందించాలని కోరారు.వారి కుటుంబ సభ్యులను పరామర్శించే వారికి ప్రభుత్వం తోడు ఉంటుందని భరోసా ఇచ్చిన ముఖ్యమంత్రి కి సిపిఐ పార్టీ ఎల్బీనగర్ నియోజకవర్గ కార్యదర్శి సామిడి శేఖర్ రెడ్డి ధన్యవాదాలు తెలియజేశారు. శివారు ప్రాంతాలు హయత్ నగర్, మనసురాబాద్ డివిజన్ పక్కన ఉన్నటువంటి ఫారెస్ట్ వల్ల వీధి కుక్కలు ఉదయం సాయంత్రం వేళలో మందల్లా వస్తున్న విషయాన్ని జిహెచ్ఎంసి అధికారులకు ఫిర్యాదు చేసినా కూడా స్పందించిన దాఖలాలు లేవని లేవని వారు అన్నారు. సీఎం ఆదేశంతో ఈస్ట్ జోన్ డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో డాగ్ స్క్వాడ్ సిబ్బందితో వివిధ కాలనీలో ఉన్నటువంటి వీధి కుక్కలపై సమాచారం ఇస్తూ అన్ని కాలనీలలో డాగ్ స్క్వాడ్ తనిఖీ చెయ్యాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి హయత్ నగర్ మండల కార్యదర్శి గోల్కొండ నాగరాజు, డాగ్ స్క్వాడ్ సిబ్బంది పాల్గొన్నారు.

## బొట్లవాణితాండ గ్రామ సర్పంచ్ గా ఒక్క అవకాశం ఇవ్వండి

### బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బాలు నాయక్



**బొంరాస్ పేట, డిసెంబర్ 4 (జనం సాక్షి):** బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన బొట్లవానితండా గ్రామ సర్పంచ్ అభ్యర్థి బాలు నాయక్ గురువారం శివాలయము, సేవాలాల్ మహారాజ్, హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఇంటింటి ప్రచారాన్ని ప్రారంభిం చారు.గ్రామ సర్పంచిగా ఒక అవకాశం ఇవ్వండి గ్రామాభివృద్ధికి తోడ్పాటునంది స్తానన్నారు.మండల బీఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షుడు నెహ్రూ నాయక్ మాట్లాడుతూ గ్రామాభివృద్ధి జరగాలంటే బాలు నాయక్ కత్తెర గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపిం చాలని కోరారు.ఈ కార్యక్రమంలో శంకర్ నాయక్, కాలు నాయక్,రవి నాయక్,రమేష్,విష్ణు,పూల్ సింగ్,దే శ్యనాయక్, పుణ్యానాయక్,రెడ్యా,సునీల్,రాము,శివరాం,రాజు,రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

## అంకితభావంతో పని చేస్తాను...కాకి ఈశ్వర్ ముదిరాజ్

**మహేశ్వరం,డిసెంబర్4(జనంసాక్షి):**మహేశ్వరం గ్రామ అభివృద్ధికి అంకితభావంతో పని చేస్తానని కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి కాకి ఈశ్వర్ ముదిరాజ్ అన్నారు.గురువారం మహేశ్వరం గ్రామ పంచాయతీ కార్యాలయంలో మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు దేప భాస్కర్ రెడ్డితో కలిసి సర్పంచ్ అభ్యర్థిగా కాకి ఈశ్వర్ ముదిరాజ్ నామినేషన్ వేశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు దేప భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ...కాకి ఈశ్వర్ ముదిరాజ్ నిత్యం ప్రజల మధ్య ఉండే నాయకుడన్నారు.కాకి ఈశ్వర్ కు కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు తెలుపుతుందన్నారు.బీజేపీ,బీఆర్ఎస్ పార్టీలను ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు.గ్రామాలలో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కూన యాదయ్య,శివగంగ ఆలయ కమిటీ చైర్మన్ అల్లే కుమార్, పోతర్ల తిరుపతయ్య యాదవ్,జంగయ్య,లాజర్, ఎపూరి నర్సింహ,హరి,మహబూబ్,పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

